కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ఆగస్టు19: కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలిపారు. తమ రక్షణ కోసం అన్నతదమ్ముళ్లకు రాఖీ కట్టుకోవడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్సీ కవిత రాజకీయ పార్టీల కక్ష పూరిత చర్యల వల్ల జైలులో ఉన్నప్పటికీ, కేటీఆర్‌కు రాఖీ పండుగను పురస్కరించుకుని వేల మంది మహిళల దీవెనలు, శుభాకాంక్షలు అందించారన్నారు. రేవంత్ అన్న అని పిలుపించుకునే రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సందర్భంలోనే మహిళలకు అనేక హామీలు ఇచ్చారన్నారు. వాటిని మ్యానిఫెస్టోలో చేర్చారన్నారు. వీటిలో ఉచిత బస్సు తప్పా, మరేమీ ఇంత వరకు అమలు కాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు హామీనిచ్చిన విధంగా రూ. 2500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని రాఖీ పండుగ సందర్భంగా ప్రకటిస్తారని మహిళలందరు ఎదురు చూశారన్నారు. కానీ నిరాశే ఎదురైందని తెలిపారు. ఈ పథకం అమలు కోసం లక్షలాది మంది మహిళలు ఎదురుచూస్తున్నారన్నారని పేర్కొన్నారు. దీని అమలు కార్యాచరణ కూడా ప్రారంభంకాలేదన్నారు. మహాలక్ష్మీ పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకం పూర్తిస్థాయిలో అమలుకావడం లేదన్నారు. ఒంటరి మహిళలు, వితంతు మహిళలు, కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. జనవరిలో దరఖాస్తులు తీసుకొని ఇంత వరకు వాటి ఊసేత్తడం లేదని విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, లైంగిక దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. హోంశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి వీటిపై స్పందిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా విఖనస జయంతి

మఠంపల్లి, ఆగస్టు 19 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల భృగు, ఆత్రి, కశ్యప, మరీచి సమేత విఖనస ఆచార్యుల జయంతి ఉత్సవాలను సోమవారం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడి పుత్రుడు విఖనస మహర్షి శ్రావణ మాసం శ్రవణ నక్షత్రం సింహలగ్నంలో నైమిషారణ్యానికి విచ్చేసి భక్తులకు మోక్షం ప్రసాదించుటకు విగ్రహారాధారణ, దేవాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని వారి విశిష్టతను అర్చకులు తెలిపారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, విశేష స్నపన, అచార్య స్తోత్ర పాఠ పఠన, కల్పసూత్ర పఠన నీరాజన మంత్ర పుష్పాదులు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో సుదర్శన హోమం

సుదర్శన హోమం జరిపిస్తున్న అర్చకులు

చివ్వెంల, ఆగస్టు 19 : మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం హయగ్రీవ జయంతిని పురస్కరించుకుని సుదర్శన సహిత లక్ష్మీ నారసింహ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు, ఆలయ పూజారి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు హైదరాబాద్, ఇతర జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

సంతోషిమాత జన్మదిన వేడుకలు

అమ్మవారికి కంఠ హారాన్ని సమర్పిస్తున్న ఆలయ కమిటీ, భక్తులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 19 : సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆ ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠ హారాన్ని ప్రధానార్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పాలవరపు రామ్మూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొలకల బుట్టలు ఎత్తుకొస్తున్న గిరిజన యువతులు

ఘనంగా తీజ్

బొడ్రాయిబజార్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని 16వ వార్డు తిరుమలనగర్ బేచిరాగ్ మాధారం ముత్యాలమ్మ ఆలయం వద్ద గిరిజనులు సోమవారం తీజ్ పండుగను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సలిగంటి సరితావీరేందర్, మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్ననాయక్, మాజీ జడ్పీటీసీ జాటోతు రాజేశ్‌నాయక్ మాట్లాడుతూ గతంలో పల్లెలు, తండాలు, గూడేల్లో నిర్వహించే తీజ్ పండుగను ఇప్పుడు పట్టణాల్లో సైతం నిర్వహించడం అభినందనీయమన్నారు. తీజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్ ధరావత్ మంగ్త్యా, ధరావత్ అజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు ధారాసింగ్, రఘుపతి, డీటీలాలు, హుస్సేన్, పాండు, నాగు, లాలు, బాలాజీ, కిషన్, తావుర్యా, నర్సింహపాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

సూర్యాపేటలీగల్, ఆగస్టు 19 : ఈ నెల 16న న్యాయవాది సంతోశ్‌పై పోలీసుల దాడిని ఖండిస్తూ జిల్లా కోర్టులో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో విధులు బహిస్కరించి నిరసన చేపట్టారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి డి.మల్లయ్య, పి.నర్సయ్య, పి.ప్రదీప్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME
★I, POTTABATHINI RAJESWARI, R/o. H.No. 1-141, Koyyalagudem, Choutuppal, Yadadri District, TS-508 252 have Changed My Name to VARKALA ANITHA, W/o. Varkala Babu.
NT-326236

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సర్లగొండ : 9182777626 | సర్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కొండమల్లేపల్లి : 9182777030 | మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777036 | కోదాడ : 9182777036

సూర్యాపేట : కలెక్టర్‌కు రాఖీ కడుతున్న దివ్యాంగురాలు అనూష

బొడ్రాయి బజార్ : పారిశుధ్య కార్మికులకు రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్లలో రాఖీ కడుతున్న దృశ్యం

సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ● ఘనంగా రాఖీ పౌర్ణమి ● మహిళలతో కిటకిటలాడిన బస్టాండ్లు

సూర్యాపేట/మేళ్లచెర్వు/ నేరేడుచర్ల/సూర్యాపేట రూరల్/చివ్వెంల/ తిరుమలగిరి/తుంగతుర్తి/నూతనకల్, ఆగస్టు 19 : సోదర భావానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లాలోని సంక్షేమ అధికారి కార్యాలయ పరిధిలో బాలసదనం చిన్నారులు సోమవారం కలెక్టర్‌కు ఆయన చాంబర్‌లో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించినప్పుడే నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. అనంతరం పిల్లలను ఆశీర్వదించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు, చైతన్యనాయుడు, చిన్నారులు అనూష, పూజ, అంజలి, ఆదిలక్ష్మి, వర్షిత, నవనీత, సౌమ్య, మదనశ్రీ, రేఖ, డీసీపీయూ రవికుమార్, చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ మంగతాయి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా ఉన్నారు.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ మండల నాయకుడు రాఘవరెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరీమణులు

నూతనకల్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

అదే విధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వారి సోదరులకు రాఖీ కట్టి సోదరి భావాన్ని చాటారు. పండుగ సందర్భంగా స్వీట్ షాపులు, రాకీ సెంటర్లలో సందడి నెలకొన్నది. రాఖీ కట్టడానికి సొంతూళ్లకు వెళ్లే మహిళలతో బస్టాండ్లు కిటకిటలాడాయి.

మేళ్లచెర్వులో సోదరుడికి రాఖీ కడుతున్న చిన్నారి

పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

రెండు బైకులు ఢీ.. వ్యక్తి మృతి

● ముగ్గురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

కోదాడ రూరల్, ఆగస్టు 19 : పట్టణంలోని ప్రధాన రహదారిపై ఆదివారం అర్ధరాత్రి రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చెరువు బజార్‌కు చెందిన గునుగుంట్ల రామకృష్ణ(48) కూరగాయల మార్కెట్‌లో పని చేస్తుంటాడు. తన మనుమరాలికి ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆదివారం రాత్రి మందుల కోసమని బయటకు వచ్చాడు. మెడిసిన్ తీసుకొని గోల్డ్ బజార్ సమీపంలో రోడ్డు దాటడం కోసం టర్నింగ్ మధ్యలో వేచి ఉండగా బస్టాండ్ నుంచి హుజూర్‌నగర్ రోడ్డు వైపు ట్రిపుల్ రైడింగ్‌లో బైక్ వేగంగా వచ్చి రామకృష్ణ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బైక్‌పై ఉన్న నల్లని మురళి, గూడెపు నవీన్, దాసోజు శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా ముగ్గురు యువకుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. రామకృష్ణ భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

నిద్రిస్తున్న మహిళ లే టార్గెట్

● వరుస దొంగతనాల్లో వ్యక్తి రిమాండ్

నేరేడుచర్ల, ఆగస్టు 19 : నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి బంగారు గొలుసుల దొంగతనాల్లో నిందితుడిగా ఉన్న మండలంలోని మేడారం గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్ఐ రవీంద్రనాయక్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంతని గోపి అనంతగిరి మండలం శాంతినగర్‌లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2023 సంవత్సరం సెప్టెంబర్ 15న రాత్రి సమయంలో మేడారంలో ఇంట్లో నిద్రిస్తున్న నెమలితోక సొడమ్మ మేడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును దొంగలించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అదేరోజు కేసు నమోదైంది. ఇదిలా ఉండగా చిలుకూరు మండలంలోని పోలేనిగూడెంలో 2022 మే 5న నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసును దొంగలించి నేరేడుచర్లలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. రెండు కేసులకు సంబంధించి 40 గ్రాముల రెండు బంగారు గొలుసులను స్వాధీన పర్చుకుని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అతడిపై మునగాల, సూర్యాపేట రూరల్, చివ్వెంల, మోతె, నడిగూడెం, చిలుకూరు, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా రేపు భారత్ బంద్

మిర్యాలగూడ : మాట్లాడుతున్న రవి

మిర్యాలగూడ, ఆగస్టు 19: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతినాయక్, వైద్యులు డాక్టర్ రాజు, ఎరుకుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ఆయా సంఘాల నాయకులు కృష్ణకాంత్‌నాయక్, సైదానాయక్, జోసెఫ్, సురేశ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మునుగోడు : ఈ నెల 21న బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోలి సైదులు కోరారు. మునుగోడులో నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాలశివరాజు అధ్యక్షతన సంఘం సమావేశం నిర్వహించారు. సైదులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, చలిచీమల యాదగిరి, ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

మిర్యాలగూడ టౌన్ : ఫొటోగ్రఫీ సంఘం జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కట్టంగూర్, ఆగస్టు 19 : అంతర్జాతీయ ఫొటో గ్రఫీ దినోత్సవం సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నిమండలాల్లో కెమెరా సృష్టి కర్త లూయాస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కట్టంగూర్ మండలకేంద్రంలో వీడియో, ఫొటో గ్రాఫర్స్ తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌తో కేక్ కట్ చేయించారు. కెమెరా సృష్టి కర్త లూయాస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ తుకారాం, మండల గౌరవ సలహాదారులు గుడిసె రవి, వీరలాల్, ఉపాధ్యక్షుడు బొబ్బిలి రాజా, శేఖర్, వాసు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండలకేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జేబీ బిల్డర్స్‌లో శ్రీ లూయాస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంధం సురేశ్, గౌరవ అధ్యక్షుడు సయ్యద్ పాషా, కార్యదర్శి చీరంబాబు, కోశాధికారి బోడిగె శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడటౌన్ :పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద చక్రి ఫొటోస్టూడియోలో ఫొటో గ్రఫీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లూయాస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘ పతాకావిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మిర్యాలగూడ ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు గంధం నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమొంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ కర్ర శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కాలంగి బ్రహ్మ, అధ్యక్షుడు చక్రి, ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

● హాలియా: హాలియాలో ఫొటోగ్రాఫర్స్ సంఘ జిల్లా అధ్యక్షుడు పసువులేటి కృష్ణ లూయాస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు నులక వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, గుండెబోయిన నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: లూయాస్ డాగూరే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

త్రిపురారం, ఆగస్టు 19 : మండలంలోని అప్పలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సీత్యాతండా గ్రామం శివారులో ఆదివారం చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పుల్లగిరి గ్రామానికి చెందిన ముడావత్ బాలు(43) 20 ఏండ్లగా మద్యానికి బానిసై రోడ్డు సంచరిస్తుంటాడు. సీత్యాతండా గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం దర్శనం నిమిత్తం తీసుకురాగా రాత్రి 10గంటల సమయంలో బాలు గుడి బయటకు వెళ్లి ఎంతసేపటికి రాకపోవడంతో బాలు భార్య వెతకగా గుడి సమీపంలోని వేప చెట్టుకు లుంగీతో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య ముడావత్ తారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెట్టు ఢీ కొని జేసీబీ ఆపరేటర్ మృతి

చిట్యాల, ఆగస్టు 19 : బైక్ చెట్టును ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్ఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన రూపని రాజశేఖర్ జేసీబీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 18 రాత్రి వెల్మినేడు గ్రామంలో పని ముగిసిన తర్వాత బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా రాత్రి 11.40 నిమిషాల ప్రాంతంలో గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీ కొట్టాడు. దాంతో ఆయన తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాజశేఖర్ తమ్ముడు రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడిన రేషన్ బియ్యంతో శ్రీనివాస్ గౌడ్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 19 :దేవరకొండ మండలం వైదోనివంపులో నల్లగాసు కొండల్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం దేవరకొండ పౌర సరఫరాల శాఖ అధికారి హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. బియ్యాన్ని ప్రస్తుతం దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో నిల్వ ఉంచినట్లు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తే సెల్. 9848 8491 26కు సమాచారం ఇవ్వాలని కోరారు.

రామలింగేశ్వరస్వామి మాస కల్యాణం

కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి ఆగస్టు 19: చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం పార్వతీ పరమేశ్వరులకు కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణ తంతును అర్చకులు వైభవంగా నిర్వహిం చారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ నవీన్‌కు మౌలిక వసతుల కల్పించారు.

సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేది ఒకటి... చేసేది మరొకటి

● బీఆర్ఎస్ కొండమల్లేపల్లి అధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి, ఆగస్టు 19 : రైతు రుణ మాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పేది ఒక మాట చేసేది మరో విధంగా ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సగం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని దుయ్యబట్టారు. 25 లక్షల మంది రైతులకు వివిధ కారణాలతో ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఒక్క గ్రామంలో కూడా సంపూర్ణ రైతు రుణ మాఫీ జరగలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్, మాజీ ఎంపీటీసీ ముడావత్ పాండు ఉన్నారు.

తెరుచుకోని పంచాయతీరాజ్ డీఈఈ కార్యాలయం

నకిరేకల్ : తాళం వేసి ఉన్న పంచాయతీరాజ్ డీఈఈ కార్యాలయం

నకిరేకల్, ఆగస్టు 19 : నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఎమ్మార్వీ, పశువైద్య కార్యాలయాల పైన మొదటి అంతస్తులోనున్న పంచాయతీరాజ్ డీఈఈ కార్యాలయం సోమవారం తెరుచుకోలేదు. ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు తాళం తీయలేదు. కేతేపల్లి, కట్టంగూర్, శాలిగౌరారం, నకిరేకల్ మండలాలలకు సంబంధించిన అమ్మ ఆదర్శ పాఠశాలల భవనాలు, గ్రామీణ రహదారులు, అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయ భవనాలు, సీసీరోడ్ల లాంటి పనులను పంచాయతీరాజ్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. కార్యాలయమే సమయానికి తీయని అధికారులు నాలుగు మండలాల పర్యవేక్షణ ఎలా సాగిస్తారో అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి 5.30 వరకు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాల్సి ఉంది. అధికారులు ఫీల్డ్‌లో ఉన్న కార్యాలయం తెరచి ఉంచాలనే నిబంధన ఉన్నా తాళం తీయకపోవడం గమనార్హం. కాంట్రాక్టర్లు, వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు కార్యాలయానికి తాళం వేయడంతో నిరాశ చెంది వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ విషయంపై కొండయ్య, పీఆర్ డీఈఈ, నకిరేకల్‌ను వివరణ కోరగా.. కేతేపల్లి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పర్యవేక్షణలో ఉన్నా. ఏఈ సంపత్ ప్రజావాణిలో ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. అటెండర్ లీవ్‌లో ఉంది. ఫీల్డ్ తిరిగి వచ్చే సరికి మధ్యాహ్నం 3.00 అయింది. అటెండర్ రెండ్రోజుల్లో వస్తారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ


హైదరాబాద్‌లోని అనిల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 19 : అనారోగ్యంతో ఆసుపత్రిలో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిలుముల అనిల్, కాశిరెడ్డి సుధాకర్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు నరేందర్, శ్రీనుయాదవ్ ఉన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న యల్లయ్య

చిట్యాల, ఆగస్టు 19 : చిట్యాల 2వ వార్డుకు చెందిన బిక్కుమీయా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. పట్టణానికి చెందిన బీఆర్ఎ